ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 05.04.2025 సమయం1.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. సామాజిక సాధికారతక కోసం అందరూ పునరంకితం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
2. రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. సామాజిక సాధికారతక కోసం అందరూ పునరంకితం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.
3. రేపు శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం రామాలయంలో ఈ సాయంత్రం సీతారాములకు ఎదుర్కోళ్ళ ఉత్సవం జరుగుతుంది.
4. రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉంది.

**సీపీఐ మావోయిస్టు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈరోజు నిషేధిత సీపీఐ మావోయిస్టు సంస్థకు చెందిన 86 మంది స్వచ్ఛందంగా లొంగిపోయారు. వీరు మల్టీ జోన్ ఐ జి పి చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా పోలీసు సూపిరిండెంట్ రోహిత్ రాజ్ , సిఆర్పిఎఫ్ అధికారులు ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మహిళలు 20 మంది ఉన్నారు. లొంగిపోయిన వారికి తక్షణసాయంగా ఒక్కొక్కరికి 25 వేల రూపాయిలు చొప్పున ఆర్థిక సాయం అందించారు. మావోయిస్టుల్లో మార్పు తీసుకు వచ్చి వారిని జన జీవన స్రవంతిలో కలపడానికి జిల్లా పోలీసులు చేస్తున్న ఆపరేషన్ చేయూత

ఫలితమే ఈ రోజు జరిగిన లొంగుబాటు అని ఐ జి పి చెప్పారు. కాగా , గడిచిన నాలుగు నెలల్లో మొత్తం 224 మంది మావోయిస్టులు లొంగిపోయారు అని వారికి అవసరమైన ఆర్థిక సాయం అందించామని ఐ జి పి తెలిపారు.

పీటీసీ, కొత్తగూడెం

**CM**

డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని , దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ముఖ్యమంత్రి ఒక సందేశంలో రెడ్డి కొనియాడారు. పేదరికంలో జన్మించిన బాబూజీ అకుంఠిత దీక్షతో అత్యున్నత స్థానానికి ఎదిగారని గుర్తు చేసుకున్నారు.

DESK

**BABU JAGJIVAN RAM JAYANTHI**

రాష్ట్ర వ్యాప్తంగా ఈరోజు మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జగ్జీన్ రామ్ కి నివాళులు అర్పించి , సామాజిక సాధికారత కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.

చిన్నతనంలోనే అంటరానితనాన్ని , కుల వివక్షను బాబు జగ్జీవన్ రామ్ ధైర్యంగా ఎదురించారని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. వికారాబాద్ లోని బిజేఆర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి స్పీకర్ నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అన్ని వర్గాల ఆదరణ , సేవాభావంతోనే ఆయన అన్ని దశాబ్ధాలు ప్రజా జీవితంలో కొనసాగారని , నేటి రాజకీయ నాయకులకు బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శమని పేర్కొన్నారు.

జగ్జీవన్ రామ్ సామాజిక సమానత్వం కోసం , దళితుల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ మంత్రి అన్నారు. సంగారెడ్డిలో

జగ్జీవన్ రామ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఆ మహనీయుని ఆశయాలను నెరవేర్చే దిశగా తమ ప్రభుత్వం పని చేస్తున్నదని మంత్రి చెప్పారు. సామాజిక న్యాయ సాధనలో భాగంగా ఇప్పటికే బీసీ కుల గణన , ఎస్సీ వర్గీకరణ చేపట్టామని పేర్కొన్నారు. కార్యక్రమంలో టీజీఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, కలెక్టర్ వల్లూరి క్రాంతి పాల్గొన్నారు.

ప్రదేశ్ కాంగ్రెసు పార్టీ హైదరాబాద్ లోని పార్టీ కార్యాలయం , గాంధీ భవన్ లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించింది. పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాలలు నివాళులు అర్పించారు.

BRS పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. శాసన మండలి ప్రతిపక్ష నేత మధు సూదన చారి ఈ సందర్భంగా మాట్లాడుతూ , బాబు జగ్జీవన్ రాం అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని అన్నారు.

డా. బాబూ జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని , కుల వివక్ష నిర్మూలనకు పోరాడారని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అన్నారు. కలెక్టరేట్ లో బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ఆయన నివాళులు అర్పించారు.

భువనగిరిలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రంధాలయ చైర్మన్ అవెస్ చిస్తీ,అడిషనల్ కలెక్టర్ వీరా రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

MSL, PTC –SIRICILLA, SANGAREDDY, YADADRI, VIKARABAD

**జగ్జీవన్ రామ్ -కిషన్ రెడ్డి:**

హైదరాబాద్ LB స్టేడియం వద్ద మాజీ ఉప ప్రధానమంత్రి , బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి నివాళులర్పించారు. హైదరాబాద్ లోని BJP రాష్ట్ర కార్యాలయం లో జరిగిన బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని

ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... బాబు జగ్జీవన్ రామ్ శాసనసభ్యుడిగా మొదలు పెట్టి , ఉప ప్రధానమంత్రి వరకు వివిధ పదవులు చేపట్టి, నైతిక విలువల కోసం కృషి చేసిన మహనీయుడని పేర్కొన్నారు.

(Soundbyte-Kishanreddy)

------MSL

MLC

హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు నామినేషన్ వేసినట్లు జీహెచ్ఎంసీ అడిషనల్ కమిషనర్ , రిటర్నింగ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. బీజేపీ తరఫున గౌతంరావు, ఎంఐఎం తరఫున ఇటీవలే ఎమ్మెల్సీగా పదవీ కాలం ముగిసిన మీర్జా రియాజ్ ఉల్ హసన్ ఎఫెండి నామినేషన్ దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా కంటె సాయన్న, చంద్రశేఖర్ చలిక నామినేషన్లు వేసినట్లు పేర్కొన్నారు. దీంతో మొత్తం ఒక ఎమ్మెల్సీ ఖాళీ స్థానానికి నలుగురు పోటీ పడుతున్నారు. ఈ ఎన్నికకు ఈ నెల 23న పోలింగ్ జరగనుంది. ఈ నెల 25 న ఓట్ల లెక్కింపు జరగనుంది. ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం ఎక్స్ఆఫీషియో ఓట్లతో కలిపి 112 ఓట్లు ఉండగా.. ఎంఐఎంకు 49 మంది, కాంగ్రెస్ కు 14 మంది సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ కు 24, బీజేపీకి 25 మంది సభ్యుల బలం ఉంది.

PN

SRIRAMA NAVAMI

రేపు శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలం రామాలయంలో ఈ సాయంత్రం శ్రీ సీతారాముల వారికి ఎదుర్కోలు ఉత్సవం జరుగుతుంది. రేపు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు అభిజిత్ లగ్నంలో భద్రాచలంలోని మిథిలా మైదానంలో శ్రీ సీతారాముల కళ్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించడానికి రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీ సమేతంగా రేపు భద్రాచలం రానున్నారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ,

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , తుమ్మల నాగేశ్వరరావు , కొండా సురేఖ కూడా ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు.

PTC, KOTTAGUDEM

శోభా యాత్ర:

రేపు జరుగనున్న శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా హైదరాబాద్ పోలీసు అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ పోలీసు కమిషనర్ CV ఆనంద్ నగరంలో శోభాయాత్ర విషయమై తీసుకోవలసిన చర్యలపై అధికారులకు ఆదేశాలిచ్చారు. గతంలో శోభా యాత్ర సమయంలో చోటుచేసుకున్న ఘటనల మాదిరి జరగకుండా చూడాలనీ , కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేయాలనీ ఆదేశించారు. ప్రధాన ఊరేగింపు మార్గంలో చిన్న ఊరేగింపులు కలసే కూడళ్ళ వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ప్రార్ధనా స్థలాలు , సమస్యాత్మకమైన ప్రాంతాలలో నిరంతర నిఘా కోసం అదనపు బలగాలను మోహరిస్తున్నారు.

---MSL

WEATHER UPDATE

రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు రెండు నుంచి మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. మరోవైపు ఉమ్మడి రంగారెడ్డి, హైదారాబాద్, నల్లగొండ, వరంగల్, మహబుబ్ నగర్ జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్తూ... ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా , ఉత్తర తెలంగాణలో జిల్లాల్లో 44 డిగ్రీల వరకు గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ఆ జిల్లాలకు వాతావరణ శాఖ ఆరేంజ్ హెచ్చరిక జారీ చేసింది.

PN

SCHEDULE SOUND BYTE...

గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషణ అభియాన్ పథకాన్ని ఖమ్మం జిల్లాలోని 1,840 అంగన్వాడీ కేంద్రాల్లో విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఈ పథకం అమలు తీరుపై ఖమ్మం అర్బన్ CDPO వీరభద్రమ్మ ఆకాశవాణితో మాట్లాడుతూ...

(SOUND BYTE...)

పిటిసి, ఖమ్మం

**OUTSORCING AEs**

390 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం వీరి సేవలు వినియోగించుకోనుంది. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో ఏడాది కాలానికి హౌజింగ్ కార్పొరేషన్ ద్వారా ఈ పోస్టులు భర్తి చేస్తారు. సివిల్ ఇంజనీరింగ్ చేసి, 44 సంవత్సరాల లోపు అభ్యర్థులు, ఈనెల 11 లోపు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవచ్చు.

Desk

**TTD**

వారాంతం కావడంతో తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. టోకెన్లు లేని వారికి శ్రీవారి దర్శనానికి 12 గంటల సమయం పడుతోంది. నిన్న శ్రీవారిని 66వేలకు పైగా భక్తులు దర్శించుకోగా 3.73 కోట్ల రూపాయలు హుండీ ఆదాయం వచ్చినట్లు తిరుమల తిరుపతి దేవస్థానం వెల్లడించింది.

కాగా, తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రతినిధులు తమ సిఫార్సు లేఖలను ఆన్ లైన్ లో జారీ చేసేలా ముఖ్యమంత్రి కార్యాలయం ఒక ప్రత్యేక పోర్టల్ రూపొందించింది. Cmottd.telangana.gov.in పోర్టల్ లోనే ఇకపై సిఫార్సు లేఖల్ని నమోదు చేయాలని, భక్తుల, దర్శన వివరాలతో ఈ పోర్టల్ నుంచి జారీ అయ్యే లేఖలనే టీటీడీ

అంగీకరిస్తుందని స్పష్టం చేసింది. కాగా , ఈ లేఖలతో సోమవారం నుంచి గురువారం వరకు దర్శనాలు కల్పిస్తారు.

Desk

**EAPCET-2025**

ఇంజనీరింగ్, అగ్రికల్చర్ విభాగాల్లో ప్రవేశాల కోసం నిర్వహించే TG EAPCET-2025 దరఖాస్తుల గడువు నిన్న సాయంత్రం ముగిసింది. ఈసారి మొత్తం 2 లక్షల 90వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇంజనీరింగ్ కి 2 లక్షలకుపైగా, అగ్రికల్చర్ కి 81వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. కాగా , ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు 200 రూపాయిల ఆలస్య రుసుముతో ఈ నెల 8 వరకు, 500 రూపాయిల ఆలస్య రుసుముతో ఈ నెల 14 వరకు , 5వేల రూపాయిల ఫీజుతో ఈ నెల 24వరకు EAPCET కి దరఖాస్తు చేసుకోవచ్చు.

DESK

**MINORS**

మైనర్లు వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని హైదరాబాద్ నగర ట్రాఫిక్ జాయింట్ పోలీసు కమీషనర్ జోయల్ డేవిస్ హెచ్చరించారు. ఈరోజు నుంచి హైదరాబాద్ లోని అన్ని ట్రాఫిక్ పోలీసు స్టేషన్ల పరిధిలో దీనిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

DESK

**UTTAM KUMAR**

కృష్ణా,గోదావరి నదులపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించిన రాయల సీమ ఎత్తిపోతల పథకంతో పాటు బంకచర్ల ఎత్తిపోతల నిర్మాణాలపై సుప్రీంకోర్టును ఆశ్రయించనున్నట్లు రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారు. జలసౌధలో నిన్న సాయంత్రం నీటిపారుదల శాఖాధికారులతో సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడూతూ... ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థీకరణ చట్టం- 2014 ని ఉల్లంగిస్తోన్నందునన సుప్రీంకోర్టును ఆశ్రయించాలని

నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ తల పెట్టిన ఈ రెండు ప్రాజెక్టుల నిర్మాణాలతో తెలంగాణ నీటి ప్రాజెక్టులకు ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని , గోదావరి నీటిని రాయలసీమకు తరలించే ప్రయత్నాలను అడ్డుకుంటామన్నారు.

MSL